65. (152)

"ఒక దివ్యమైన సంగతితో నా హృదయము బహుగా ఉప్పొంగుచున్నది"
కీర్తనలు 45 : 1

పల్లవి: దేవా నా ప్రభువా నిను గూర్చి ఉప్పొంగె నా హృదయం

1. నీ నామమును నే ఘనపరచి హెచ్చించి పూజింతున్
శ్లాఘించి కొనియాడుటలో నాకిచ్చిన నీ కృపకై ॥దేవా॥

2. ఎండిన భూమిలో లేత మొక్కవలె పలు శ్రమలను పొందితివి
వ్యసనాక్రాంతుడవై వ్యాధినొంది నా శిక్షను పొందితివి ॥దేవా॥

3. ధవళ వర్ణుడ రత్న వర్ణుడవు నా ప్రియుడవు నీవే ప్రభూ
పదివేలలో నిను గుర్తించెదను నా పరమ పితా నిన్ను ॥దేవా॥

4. గొఱ్ఱెపిల్ల పెండ్లి విందునందు రారాజు రూపమును
నిరతంబును చూచె నిరీక్షణతో నింగిని నే జూచెదను ॥దేవా॥